

# పులి అలజడి

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం ఆనందాపూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువు వద్ద పంట పొలాల్లో పెద్ద పులి అడుగులు కనిపించగా, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గురువారం ఉదయం అటవీ అధికారులు అక్కడికి చేరుకొని పెద్దపులి అడుగులేనని నిర్ధారించారు. ఆనందాపూర్, మెట్‌పల్లి, నాయుడుపేట, లింగాల, జక్కపల్లి, నాగారాం, సూరారం, బుయ్యారం, బొమ్మెన తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుష్నపల్లి ఎఫ్‌ఆర్‌వో దయాకర్ హెచ్చరించారు.


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 5 డిసెంబర్ 2025 | ■ 13 పేజీలు


■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి
■ ఏడాదిలోగా పనులు ప్రారంభిస్తాం
■ ఇంద్రవెల్లిలో 'కొమురం భీం విశ్వవిద్యాలయం'
■ వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం
■ కొరటా-చనాఖాను జాతికి అంకితం చేస్తాం
■ తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తాం ■ త్వరలోనే ప్రాణహిత పనులు
■ కేసీఆర్ ఇంట్లో కాళేశ్వరం కనకవర్షం
■ సొంత పిల్లలే కత్తులతో పొడుచుకుంటున్నరు!
■ తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నారు...
■ ఏకగ్రీవాలకు గ్రామస్థులను ఒప్పించండి
■ ఆదిలాబాద్ ప్రజా విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి
■ భారీగా తరలివచ్చిన జనం ■ కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

# ఎర్రబస్సు రాని చోటుకు
# ఎయిర్‌బస్ తెస్తా
## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

**తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్‌ను అభివృద్ధి చెందిన జిల్లాగా అగ్రస్థానంలో నిలబెట్టే విధంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి జిల్లాలోని పంట పొలాలకు నీళ్లిస్తామన్నారు. త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం మంజూరు చేస్తామని ప్రకటించారు.** 'ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆదిలాబాద్ పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టు, చనాక-కొరాట ప్రాజెక్టు నిర్మాణంతో పాటు, విమానాశ్రయం, విశ్వవిద్యాలయం ఏర్పాటు, సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి పలు కీలక అంశాలను వివరించారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేకమైన ప్రణాళికలు తయారు చేసి సమీక్షా సమావేశం నిర్వహించి ఇక్కడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణంపై ప్రత్యేక దృష్టిని సారించి, ఏడాది తిరిగేలోపు విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఆదిలాబాద్ జిల్లాలో ఎర్రబస్సులు ఆపడమే కష్టమనుకున్న ప్రాంతంలో విమానాలు దిగేలా చేస్తామన్నారు.









10

## అమ్మా..ఎందుకిలా చేశావ్..!

■ క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య
■ తల్లి ప్రేమకు దూరమైన చిన్నారులు
■ తల్లడిల్లితున్న పసి హృదయాలు..
■ బిర్సాయిపేటలో విషాదం



13




## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

■ గ్రామాల్లో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
■ సమస్యాత్మక కేంద్రాల్లో పట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలి
■ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
■ ఉమ్మడి జిల్లా ఎస్పీలతో డీజీపీ శివధర్ రెడ్డి సమీక్షా సమావేశం

### ఆదిలాబాద్ జిల్లాను
## మినీ కాశ్మీర్ చేస్తాం



**రానున్న రోజుల్లో టూరిజం హబ్‌గా ఆదిలాబాద్ మారబోతోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రకృతి సౌందర్యంతో పాటు చారిత్రాత్మక నేపథ్యం ఆదిలాబాద్ జిల్లాకు ఉందన్నారు.** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆదిలాబాద్‌ను మినీ కాశ్మీర్‌గా మారుస్తామని.. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. దీంతో ఆదిలాబాద్‌కు పెట్టుబడులు వస్తాయని.. యువకులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దే గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు.



## ఆశ్రమ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

■ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
■ ఐటీడీఏ ఇంచార్జ్ పీవో యువరాజ్



## నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

### నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి - మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**భీమారం, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామ పంచాయతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం, కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీ లలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సి.ఐ. నవీన్ లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పంటపొలాల్లో పులి

### ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి
### కృష్ణపల్లి ఎఫ్ఆర్ఓ దయాకర్

**కన్నెపల్లి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** మండలంలోని ఆనందపూర్ గ్రామ సమీపంలో పెద్ద చెరువు ప్రాంతంలో, చెరువు కింద ఉన్న పంట పొలాల్లో పెద్ద పులి అడుగులు కనిపించడంతో స్థానిక గ్రామలలో భయాందోళనలు మొదలయ్యాయి. గురువారం ఉదయం పెద్ద చెరువు సమీపంలో పెద్దపులి అడుగులను స్థానికులు గుర్తించి అటవీ అధికారులకు సమాచారాన్ని తెలిపారు. అడుగులను పులి అడుగులుగా గుర్తించిన అటవీ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పంట పొలాల్లో ఉండే ప్రజలు, పత్తి పంటను తీసే ప్రజలు, స్థానిక గ్రామాల ప్రజలు ఒంటరిగా ఉండవద్దని, ఎవరికైనా పులి కనిపించిన, అడుగులను గుర్తించిన అటవీ అధికారులకు సమాచారం అందించాలని కృష్ణపల్లి ఎఫ్ఆర్ఓ దయాకర్ తెలిపారు. ముఖ్యంగా ఆనందపూర్ పరిసర ప్రాంతాలైన ముత్తాపూర్, కన్నెపల్లి, మెట్టుపల్లి, నాయకునిపేట, లింగాల, జిల్లెడ, జక్కేపల్లి, బుయ్యారం, గ్రామాలతో పాటు కన్నెపల్లి, వేమనపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ పరిసర గ్రామాల శివారు ప్రాంతాల్లో అటవీ ప్రాంతం ఉండటంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, పులి ఎటువైపు వెళ్ళింది అనేదానిపై అటవీ అధికారులు క్షేత్ర పరిశీలన చేస్తున్నారని ఎఫ్ఆర్ఓ తెలిపారు.



## ఆశ్రమ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఐటీడీఏ ఇన్ చార్జి పీవో యువరాజ్ మర్మట్



**ఉట్నూర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** ఐటీడీఏ పరిధిలో ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ ఇంచార్జ్ పీవో యువరాజ్ మర్మట్ అన్నారు. గురువారం జైనూర్ మండలంలోని రాశిమెట్టలోని ఆశ్రమ పాఠశాల, భూసిమెట్టలోని గిరిజన గురుకుల కాలేజ్‌ను ఆయన అకస్మికంగా తనిఖీలు చేశారు. రిజిస్టర్లు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడారు. గిరిజన విద్యారంగాన్ని బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత పొందే విదంగా చూడాలని ఉపాధ్యాయులకి ఆదేశించారు. చలి తీవ్రత ఎక్కువ ఉండడం వలన విద్యార్థులకు ఉదయం స్నానానికి వేడి నీళ్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజు వారిగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలిస్తూ, ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు జెఈఈ, నీట్‌కు ప్రిపేర్ అయ్యే వారికి తగిన సలహాలపై నివృత్తి చేయాలన్నారు. అదే విధంగా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారులు తెలియజేయాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా నిరంతరం కష్టపడి చదువుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దివంగత సీఎం రోశయ్య సేవలు చిరస్మరణీయం



**మంచిర్యాల, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాన భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్‌గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**సాత్నాల, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆయా సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఇందులో భాగంగా సాత్నాల మండలంలోని రామాయి గ్రామ శివారులో స్థాపించబోయే రేణుక సిమెంట్ ప్రైవేటు పరిశ్రమలో భూములు కోల్పోయిన.. భూ నిర్వాసితుల పక్షాన.. న్యాయమైన డిమాండ్ల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్దాం అనుకుంటే ముందస్తు అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మాజీ ఎంపీపీ గంద్రత్ రమేష్ అన్నారు. గురువారం ఆయనకు రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకపక్క ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూనే పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రజల యొక్క గొంతు నొక్కుతు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు.





## పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

■ కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశం



**మంచిర్యాల, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని, ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14, 20 వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు, అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు, టి - పోల్ ఎంట్రీలు, రికార్డులు, మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులకు, సిబ్బందికి తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 6 మంది సర్పంచ్‌లు, 268 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, టి-పోల్ ఎంట్రీలు పూర్తిగా మ్యాచ్ అయ్యాయని తెలిపారు. 72 వెబ్ కాస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 26 సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ సంబంధిత హ్యాండ్లింగ్ పంచాయతీ కార్యదర్శి పరిధిలో ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ ప్యాకింగ్, నిర్వహణ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందన్నారు. అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, స్టేజ్ 2 ఆర్. ఓ. ల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో 6 స్థానాలు ఏకగ్రీవం కాగా 3 స్థానాలలో నామినేషన్లు రాలేదని, 81 స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లు సృష్టించే రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

బెల్లంపల్లిలో అర్ధరాత్రి డీసీసీ భాస్కర్ ఆకస్మిక పర్యటన
పాత నేరస్తుల ఇళ్ల తనిఖీ, కౌన్సిలింగ్



**బెల్లంపల్లి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లిలో మంచిర్యాల డీసీసీ భాస్కర్ ఆకస్మికంగా పర్యటించారు. బుధవారం అర్ధ రాత్రి ఆయన రౌడీషీటర్లతో మాట్లాడారు. ఎన్నికల వేళ అసాంఘిక చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల డీసీసీ ఏ.భాస్కర్ హెచ్చరించారు. ప్రజా జీవనానికి విఘాతం కలిగించే వారినీ సహించమన్నారు. తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామ పంచాయితీ పరిధిలో నేరప్రవృత్తి కలిగిన రౌడీషీటర్ల ఇండ్లను డీసీపీ ఆకస్మిక తనిఖీ చేసి వారి కదలికల వివరాల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు చేయకుండా సత్ప్రవర్తన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఎటువంటి గొడవలు చేయవద్దని, ఒకవేళ ఎవరైనా గొడవలు చేసినట్లయితే పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ప్రతి ఒక్కరిపై నిఘా ఏర్పాటు చేశామని, ఏ చిన్న తప్పు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు మంచిర్యాల జోన్ పోలీసు కార్యాచరణ రూపొందించి, నట్లు చెప్పారు. పాత నేరస్తులపై నిఘా పెంచి అన్ని కోణాల్లో దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే జిల్లాలో గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ లను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికల పై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. డీసీపీ వెంట బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ. హెచ్ హనోక్, తాళ్ల గురజాల ఎస్సై బి రామకృష్ణ ఉన్నారు.



## శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్యే గడ్డం వినోద్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. దేవాలయానికి వెళ్లిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు అర్చన చేసి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయనకు పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ నాతరీ స్వామి, మాజీ జెడ్పిటీసీ రామ్‌చందర్, నాయకులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల పరిశీలన

**కుభీర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండలంలోని ఆయా గ్రామాల్లో నామినేషన్ కేంద్రాలను గురువారం ఎంపీడీవో సాగర్ రెడ్డి పరిశీలించారు. నామినేషన్ వచ్చిన అభ్యర్థులకు అన్ని ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాలని ఏదైనా సమాచారం అడిగితే వెంటనే అందించాలని పేర్కొన్నారు. కుబీర్ తదితర గ్రామాలను సందర్శించి ఎన్నికలకు సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు.



## తిర్యాణి బాలుడి హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**తిర్యాణి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
తిర్యాణి మండలం ఉల్లిపిట్ట గ్రామంలో 2023లో జరిగిన బాలుడి హత్య కేసులో నిందితులు తరుణ్, నరుణ్‌లకు జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. ఫిర్యాదుదారురాలు అరుణబాయ్ కుమార్తెను ప్రేమ పేరుతో వేధించిన తరుణ్, ఆమె కుటుంబంపై ప్రతీకారంగా 8వ తరగతి విద్యార్థి ఉదయ్ కిరణ్‌ను ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు గొంతునొక్కి హత్య చేసినట్లు విచారణలో తేలింది. పీపి జగన్మోహన్‌రావు వాదనలు, పోలీసుల కృషి ఫలితంగా నేరం రుజువైంది. తరుణ్‌కు రూ.28,000, నరుణ్‌కు రూ.26,000 జరిమానా విధించారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నరసింహస్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ



**లక్సెట్టిపేట, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
కార్తీక పౌర్ణమి సందర్భంగా మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మున్సిపాలిటి పరిధిలోని మోదేల శివారులోనీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నరసింహ స్వామి ఆలయం వద్ద గురువారం ఎనిమిదవ గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్సెట్టిపేట పట్టణ పురోహితులు భరద్వాజ శర్మ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నరసింహ స్వామి ఆలయ స్వయంభు వెలిసిందని, ఆలయ నిర్మాణం కోసం భక్తులు వస్తురూపేన, ధన రూపేన, శ్రమ రూపేన అందరూ కృషి చేయాలని, తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతి పౌర్ణమిన ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని భక్తులు గుట్టపై వెలసిన స్వామివారిని ఈ మార్గశిర మాసంలో దర్శించుకుంటే ఎంతో పుణ్యమని తెలిపారు. గిరి ప్రదక్షిణ అనంతరం స్వామివారికి పంచామృతాభిషేకం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా భగవద్గీత, హనుమాన్ చాలీసా పారాయణం, శివ శంకర భక్త మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. గిరి ప్రదర్శనలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# పోలీస్ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి

**సిబ్బంది అందరికీ ఉపయోగకరంగా నిర్మించడం అభినందనీయం**

**గౌరవ వందనం చేసిన జిల్లా పోలీసు సిబ్బంది - మొక్కను నాటి, గెస్ట్ హౌస్ పరిసరాలను పరిశీలించిన డీజీపీ**

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఎస్పీలు సాదరంగా పూల మొక్క అందజేసి జిల్లాకు ఆహ్వానించారు. జిల్లా సాయుధ పోలీసు సిబ్బందిచే గౌరవ వందనాన్ని సమర్పించి డీజీపీకి ఆహ్వానం పలికారు. వివిధ సందర్భాలలో జిల్లా కేంద్రానికి వచ్చిన అధికారులకు, సిబ్బందికి వసతి గృహంగా ఉండేటువంటి పోలీసు గెస్ట్ హౌస్‌ను ఈరోజు సాయంత్రం తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఈరోజు పునః నిర్మాణం ప్రారంభం చేశారు. ప్రాంగణం మొత్తం పరిశీలించి పోలీస్ గెస్ట్ హౌస్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా పోలీస్ సిబ్బందికి అధికారులకు ఉపయోగపడేలా దీనిని నిర్మించినందుకు అభినందనలు తెలియజేశారు. గెస్ట్ హౌస్ ప్రాంగణం నందు రాష్ట్ర డిజిపి, ఐజీలు, జిల్లా ఎస్పీ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో మల్టీ జోన్ వన్ ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఐజి రమేష్, అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, మంచిర్యాల్ ఎసిపి ఎగ్గడి భాస్కర్, అదనపు ఎస్పీలు కాజల్ సింగ్, బి సురేందర్ రావు, ఏఎస్పి చిత్తరంజన్, పి మౌనిక, డీఎస్పీలు శ్రీనివాస్, జీవన్ రెడ్డి ఉమ్మడి జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలనీ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని గురువారం బెల్లంపల్లి రూరల్ సిఐ కార్యాలయంలో రౌడీ షీటర్లు, పాతనే రస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జీవనశైలి మార్చుకొని జీవనశైలి మార్చుకొని ఎలాంటి నేరాలకు దూరంగా ఉండి గౌరవంగా బతకాలన్నారు. స్థానిక ఎన్నికలను ప్రశాంతత కు విరాటం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారన్నారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోఉన్న రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఎలాంటి నేరాల్లో పాల్గొన్న వారి అందరి మీద చట్టపరమైన చర్యలు తీసుకొని, వారి మీద పీడీ యాక్ట్ కూడా ఓపెన్ అయ్యేలా చర్యలు ఉంటాయని తెలిపారు. బెల్లంపల్లి రూరల్ సిఐ హెచ్ హనోక్, బెల్లంపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్ రావు, తాండూరు సీఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## గూడెం దేవాలయంలో సత్యనారాయణ వ్రతాలు

**దండేపల్లి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి దేవాలయంలో 201 జంటలతో వేదపండితులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేయించారు. మార్గశిర పౌర్ణమి సందర్భంగా గురువారం పలు ప్రాంతాల నుండి ప్రజలు భక్తులు దేవాలయానికి భారీగా చదివి వచ్చి స్వామివారికి పూజలు చేశారు. అనంతరం దేవాలయ మండపంలో జంటలతో వేద పండితులు సత్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని చేయించారు.



# కోడ్ ఉల్లంఘించిన ఉద్యోగులను తొలగించాలి

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు**



**మంచిర్యాల, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల నియ మావళిని విస్మరించి అధికారులు తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దండేపల్లి మండలం పాత మామిడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాధవిని కాంగ్రెస్ నాయకుల అండదండలతో ఒత్తిడి చేసి నామినేషన్ విత్‌డ్రా చేసుకునేలా చేయడం అమానుషమన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన నియమ నిబంధనలను తుంగలో తొక్కి ఎన్నికల కోడ్‌ను సైతం విస్మరించిన స్థానిక ఎస్ఐని, రిటర్నింగ్ అధికా రులను వెంటనే విధుల నుంచి తొలగించి వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఈ అంశంపై హైకోర్టుకు వెళ్లి న్యాయం జరిగేలా చూస్తామ న్నారు. తమ ప్రభుత్వ హయాంలో పూర్తి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించినప్పటికీ ఏఒక్క చోట అపశృతులు దొర్లిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాధవి ఉపసంహరణ చేసుకునే సమయం దాటిపోయినప్పటికీ కూడా ఆమెను విత్‌డ్రా చేయించడానికి స్థానిక పో లీసులు భయభ్రాంతులకు గురిచేసి కేసులు నమోదు చేస్తామని మ ర్యాద పూర్వకంగా విత్‌డ్రా చేసుకోవాలని చెప్పడం గర్హనీయమన్నా రు. ఈ విషయంపై కలెక్టర్‌కు సాయంత్రం అడగగా కలెక్టర్ కూడా స్పందించకపోవడం విస్మయానికి గురి చేసిందన్నారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో కలెక్టర్, రిటర్నింగ్, ఇతర అధికారులు కాంగ్రెస్ అభ్యర్థి వైష్ణ విని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్, నియమాలు పాటించని ఎన్నికల అధికారులు, ఎస్ఐపై న్యాయం పోరాటం చేస్తామని, కోర్టులో తేల్చుకుంటామన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్‌రావు మాట్లాడుతూ నామినే షన్ జాబితాలో వైష్ణవి పేరు లేకున్నా ఆమెను సర్పంచుగా ప్రకటించడం ఏమిటని, ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూనీ చేస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సత్యం, నస్పూర్ పట్టణాధ్యక్షుడు సుబ్బన్న, రవీందర్‌రెడ్డి, తిరుపతి, అత్తి సరోజ, నరేష్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సక్షమంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**కాసిపేట, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్ధతునిచ్చిన అభ్యర్థులు అధిక స్థానాల్లో గెలుపు సాధించి సత్తా చాటుతారని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు పోడేటి చంద్ర గౌడ్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలో పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ ప్రజలకు బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలు ఎన్నిటికి మర్చిపోరన్నారు. సమన్వయంతో పని చేస్తూ బీఆర్ఎస్ మద్దతునిచ్చిన సర్పంచ్, వార్డు సభ్యుల పోటీదారులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణా రెడ్డి, సీనియర్ నేతలు రాంటింకి వాసుదేవ్, సుధాకర్ రెడ్డి, ఈర్ల లచ్చన్న, గ్రామ అధ్యక్షుడు కంది ధర్మయ్య, మాజీ ఉప సర్పంచ్లు పోడేటి సుమన్ గౌడ్, దుర్గం సూర్య ప్రకాష్, కంది నరేష్, సురేష్, రాజేష్, రాజశేఖర్, శ్యాం పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి రవాణా సదుపాయం కల్పించాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**


కాల్ టెక్స్ ఏరియా రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుంచి రవాణా సదుపాయం కల్పించాలని బెల్లంపల్లి కాంగ్రెస్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బెల్లంపల్లి రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గోపి కలిసి వినతి పత్రం అందజేశారు. అండర్ బిజి నుంచి బైకులు ఆటోలు వెళ్లేందుకు వీలు కల్పించాలని కోరారు. కాల్ టెక్స్ నుంచి బైపాస్ రవాణా సదుపాయం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రవాణా సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్, 10 వ వార్డు మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఎంఏ సలీం ఉన్నారు.



## శివాలయంలో నాగుపాము

**వాంకిడి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని శివాలయంలో గురువారం ఉదయం ఒక నాగుపాము ఆలయ ఆవరణలో కనిపించి, నెమ్మదిగా గర్భగుడి లోకి వెళ్లిపోయింది. ఈ సంఘటనతో భక్తులు భయాందోళనకు గుర య్యారు. ఆలయ నిర్వాహకులు వెంటనే భక్తులను బయటకు తరలించి అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, పామును సురక్షితంగా బయటకు తీసి అడవిలో విడిచిపెట్టే చర్యలు చేపట్టారు.





## ఘనంగా దత్త జయంతి వేడుకలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో గురువారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రామ్‌నగర్ కాలనీ లోని దత్త మందిర్లో శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠాధి పతి యోగానంద సరస్వతి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు మేళ తాళాల మధ్య నృత్యాలు చేస్తూ గురుదేవుని కీర్తనలు ఆలపిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ చేశారు.

## ఘనంగా పల్లకీ సేవ



**లక్ష్మణచాంద, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

లక్ష్మణచాంద మండలంలోని మునిపెల్లి గ్రామంలో గురువారం దత్తజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ దత్త సాయి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. వీడీసీ ఆధ్వర్యంలో పల్లకీ సేవ నిర్వహించగా.. సాయి నామస్మరణతో మార్మోగింది. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో నావికా దళ దినోత్సవం



**నిర్మల్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

శ్రీ సరస్వతి శిశుమందిర్ బుధవార్పేట్ పాఠశాలలో జాతీయ నావికా దళ దినోత్సవం ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులు నౌకాదళ వేషాధర ణాలు ప్రదర్శించారు. భారతీయ నావికా దళానికి సెల్యూట్ చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు ఇచ్చారు. తదనంతరం పాఠశాల ప్రధానాచార్యులు కొండూరు నరేష్ మాట్లాడుతూ దేశానికి నావికాదళం సేవలు ఘనీయమని తెలియజేశారు. భారత నావికా దళ పితామహుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని 1971లో జరిగిన భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించినందుకు గాను ఆపరేషన్ ఫ్రైడ్ అండ్ స్మరించుకుంటారని తెలియజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అధికారులతో సమావేశం

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రిసైడింగ్, పోలింగ్ అధి కారుల రెండవ ర్యాండామైజేషన్‌ను ఎన్నికల సాధా రణ పరిశీలకులు వెంకన్న, వ్యయపరిశీలకులు విజయతో కలిసి నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిపిఓ రమేష్, డిఆర్డీఓ రవీందర్, డిఎల్పీవో ఫణిందర్, సిబ్బంది పాల్గొన్నారు.



# పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**ఆసిఫాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సూచించారు. గురువారం హైదరాబాద్ నుంచి ఇతర ఎన్నికల కమిషనర్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. మూడో విడుతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీసీ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ దోత్రే అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 పంచాయతీలు, 2,874 వార్డు స్థానాలకు మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యయలు తీసుకుంటున్నామని తెలిపారు. పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. చివరి విడత ఎన్నికల కోసం సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషనల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మూడు విడతల ఎన్నికల కోసం 87 జోన్లుగా ఏర్పాటు




చేశామన్నారు. మండల ప్రత్యేకాధికారులు, జోనల్ అధికారులు, నోడల్ అధికారులు, తహసీల్దార్‌లు,ఎంపీడీవోలు, కార్యదర్శులు, పోలీసు శాఖ సమన్వయంతో ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా పర్యవేక్షిస్తున్నామని వివరించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివంగత సీఎం కొణజేటి రోశయ్య సేవలు మరవలేనివి



**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్‌గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం స్థానిక పెన్‌గంగా భవన్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అద నపు కలెక్టర్ శ్యామలాదేవి, ఏవో వర్ణ, ఉద్యోగులు, సిబ్బం దితో కలిసి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణా టక రాష్ట్రాల గవర్నర్‌గా పని చేసి విశిష్ట సేవలు అం దించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గు ర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికా రికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మ హనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం క్షమాపణ చెప్పాలి

**నిర్మల్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

హిందూ దేవతలను దూషిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అయ్యప్ప స్వాములు డిమాండ్ చేస్తున్నారు. నిర్మల్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో 50 మంది అయ్యప్ప స్వాములు శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. ప్రస్తుతం ఈ బృందం తమిళనాడు రాష్ట్రంలో పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతలను అవమానపరిచేలా మాట్లాడటం బాధాకరంగా ఉందని, ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని హిందూ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

### గుడుంబా స్థావరాలపై
## దేవాపూర్ పోలీసుల దాడులు

**కాసిపేట, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని లంబాడి తండా(డీ) గ్రామ పంచాయతీలో గుడుంబా స్థావరాలపై గురువారం దేవాపూర్ పోలీసులు దాడులు చేశారు. దేవాపూర్ ఎస్ఐ గంగారాం, తన సిబ్బందితో కలిసి లంబాడితాండ(డీ)లో గుడుంబా నిలువ చేసిన స్థావరాలను గుర్తించి గుడుంబాను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా దేవాపూర్ ఎస్ఐ గంగారాం మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా, అమ్మకాలు చేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాటు సారా తాగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్య క్రమంలో దేవాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**నేరడిగొండ, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సక్షమంలో పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని బుద్దికొండ గ్రామానికి చెందిన నరోత్తం రెడ్డి, ఆశ రెడ్డి, లక్ష్మ రెడ్డి, నల్ల నరేష్ రెడ్డిలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, లవ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. బోథ్ మండల కేంద్రానికి చెందిన విద్యావంతురాలు బత్తుల వసంత ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి ఏర్పడ్డ కొత్త రాష్ట్రంలోనే పేద, గిరిజన బిడ్డలకు గురుకులాలు కట్టించి, 33 జిల్లాలకు 33 మెడికల్ కాలేజీలు నిర్మించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన కేసీఆర్ పార్టీలో చేరడం అదృష్టమని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ విద్యావంతులు రాజకీయాల్లో రాణించాలని వారి పట్ల పలువురికి అవగాహన కలుగుతుందని అన్నారు. యువకులు సైతం రాజకీయ రంగాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

## పోస్టల్ బ్యాలట్ పత్రాలను ఎన్నికల పరిశీలకులు

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

గురువారం జెడ్పీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలట్ పత్రాలను ఎన్నికల సాధారణ పరిశీల కులు టి.వెంకన్న, వ్యయ పరిశీలకులు విజయతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిపిఓ రమేష్, డిఆర్డీఓ రవీందర్, డిఎల్పీవో ఫణిందర్, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.





### ఆదిలాబాద్‌లో సీఎం పర్యటన

## పలువురు నేతల ముందస్తు అరెస్ట్

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగానే పలువురు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, విద్యార్థి, ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదిలాబాద్ పట్టణంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బుట్టి శివ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ మరో వైపు ఇచ్చోడ, నార్నూర్ మండలాల్లో ఆదివాసీ తుడుందెబ్బ నాయకులను పోలీసులు ఉదయం అరెస్టు చేశారు. కాగా ప్రశ్నించే గొంతుకలను అరెస్టులతో అణచివేస్తే ఊరుకోమని.. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని ఆయా పార్టీలు, సంఘాల నేతలు మండిపడుతున్నారు.

### వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

## వికలాంగుల దినోత్సవం



**ఖానాపూర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘం స్థానిక మానసిక వికలాంగుల భవిత కేంద్రంలో వికలాంగులకు నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చిటికేసి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిటికేసి సతీష్, కుమార్ కోశాధికారి సతీష్ కుమార్, మండల విద్యాధికారి సంధ్య, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ సాయన్న, భవిత కేంద్ర ఇంచార్జ్ లక్ష్మి, శంకర్, రవికాంత్, ప్రవీణ్, సరిత, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



**మంచిర్యాల, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హాజీపూర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిని మాధవరపు శ్రీలతకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
శ్రీ దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి బాబా ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఇందారపు మధుకర్ శర్మ,అర్చకుడు ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో సాయి బాబా, దత్తాత్రేయ, గణపతి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం గీతా పారాయణం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేపట్టారు.

# కంపెనీల పేరుతో పేదల భూములు దోపిడీ





### బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
### సిర్పూర్ ప్రజలే నా కుటుంబ సభ్యులు

**కాగజ్‌నగర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
స్థానిక ప్రజల కోసం కంపెనీలు పెడుతున్నామని, భూమి ఇచ్చిన వారికి ఉద్యోగం కూడా ఇస్తామని నమ్మించి, పేదల భూములను గుంజుకొని మోసం చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. భూములను బినామీల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి, కంపెనీ ఏర్పాటు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన మండిపడ్డారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గురువారం ఆయన కాగజ్‌నగర్ మండలంలోని జగన్నాథపూర్ గ్రామంలో పర్యటించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నాథపూర్ ప్రాజెక్టును గత పాలకులు ఇసుక దందా చేయడానికే వాడుకున్నారని డా.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు."ఇప్పటివరకు పాలకులు ఎందరు మారినా జగన్నాథపూర్ ప్రాజెక్టును ఎందుకు పూర్తిచేయలేదు?" అని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టు కట్టకుండా, కాలువలు తవ్వి వదిలేశారని, పల్లెల్లోని ప్రజలు కాగజ్ నగర్ వెళ్లడానికి కనీసం బ్రిడ్జి కూడా నిర్మించలేకపోయారని విమర్శించారు.

**సిర్పూర్ ప్రజలే నా కుటుంబం...**
సిర్పూర్ నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులని డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఆస్తులను కుటుంబ సభ్యులకు పంచడం, కాంట్రాక్టులను బంధువులకు ఇవ్వడం వంటి పనులు తాను చేయనని తెలిపారు. నేను ఇతర ప్రాంతాల నుండి బంధువుల కుటుంబాలను ఇక్కడికి తీసుకొచ్చి దోపిడీ చేయను. ఇక్కడి ప్రజల అభివృద్దే నాకు ముఖ్యం, అని ఆయన నొక్కి చెప్పారు. వందేళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు బోరిగాం, జవాజిగూడ ప్రజలు కాగజ్ నగర్ రావడానికి రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వందేళ్ల నుండి ఈ గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జవాజిగూడ గ్రామానికి చెందిన మహిళలు అంగన్ వాడీ సబ్ సెంటర్ కావాలని, పాఠశాలలో ఇద్దరి బదులు ఒకరే టీచర్ ఉన్నారని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

**విద్యార్థులకు ప్రోత్సాహం...**
అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మాట్లాడిన డా. ప్రవీణ్ కుమార్, వారితో బోర్డుపై లెక్కలు చేయించి బహుమతి ఇచ్చి ప్రోత్సహించారు. ఇంకా బాగా చదువుకోవాలని వారికి సూచించారు. రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో తాము బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, మండల కన్వీనర్ పర్వతి అంజన్న, మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దత్త జయంతి వేడుకలు ఎమ్మెల్యే ఏలేటి పూజలు

**నిర్మల్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
దత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్వహించారు. దత్త జయంతి సందర్భంగా సారంగాపూర్ మండలంలోని ప్యారామూర్, మలక్ చించొలి గ్రామాల్లోని దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, మండల అధ్యక్షులు నరేష్ తో పాటు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### సీఐటీయూ మహాసభల

## పోస్టర్ల ఆవిష్కరణ

**తాండూర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
సీఐటీయూ ఆధ్వర్యంలో డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్‌లో జరుగనున్న సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభల పోస్టర్ మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం, జిల్లా కమిటీ సభ్యుడు దేవదాస్ మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుంది అన్నారు. ఈ మహాసభలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు సాధించిన హక్కులను చర్చించి భవిష్యత్తు మూడు సంవత్సరాలలో సీఐటీయూ చేయబోయే కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడానికి తీర్మానాలు చేయబోతుంది అన్నారు. ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీలారాణి, విజయలక్ష్మి, వరలక్ష్మి, హనుమక్క, కమల, హనుమక్క, కమల, రాధ, మల్లక్క, దవన భ్రమరేశ్వరి, ఆనీషా నానయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## ధనురా సర్పంచ్ ఏకగ్రీవం

### 8 వార్డు సభ్యులు సైతం ఏకగ్రీవ ఎన్నిక

**కెరమెరి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్ర మంలో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బోణి కొట్టింది. కెరమెరి మండలంలోని ధనోర గ్రామపం చాయతీ సర్పంచ్‌గా సిడం గంగు ఏకగ్రీవం అయ్యారు.సర్పంచ్ స్థానంతో పాటు ఎనిమిది వార్డు సభ్యులు సైతం ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం విశేషం. మొదటి విడతలో భాగంగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమంలో నామినేషన్లు వేసిన పలువురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నుంచి వైదొలగడంతో ఒక్కో వార్డులో ఒకే అభ్యర్థి ఉం డడం ద్వారా ఎన్నిక ఖాయమైంది. ఏకగ్రీవం అయినా సర్పంచ్ సిడం గంగు, ఉప సర్పంచ్ సయ్యద్ అబ్దుల్ రిజ్వాన్, వార్డు సభ్యులు సోనేరావు ,వాసుదేవ్, రేవతి, బింబాయి, ధర్మ, అభిబ్ ఖాన్, ఫర్జనభిలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.





### భక్తిశ్రద్ధలతో బాజీరావ్

## బాబా సప్తాహ వేడుకలు

**బేల, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఏటా బ్రహ్మలిన్ సద్గురు బాజీరావ్ బాబాను స్మరిస్తూ నిర్వహించే సప్తాహ కార్యక్రమం బేలా మండలంలోని మనియార్ పూర్ గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి నిత్యం ప్రభాత బేరి, ధ్యాన కీర్తన, ప్రవచనలతో పాటు సాంస్కృతిక, అధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతూ వస్తున్నాయి. ముగింపు సందర్భంగా జ్ఞనేశ్వర్, నివృత్తి, సోపాన్, ముక్తబాయి వేశాదారనాలో ఉన్న చిన్నారులను రథం పైనా ఉంచి గ్రామంలో శోభయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రథానికి పూజలు చేశారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన బృందాలు ఆలపించిన భక్తి గీతాలు, బాబా నామస్మరణతో గ్రామ వీధులన్నీ మారుమోగాయి. అనంతరం దహహండి కాళ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకుడు శ్రీనివాస్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానా లకు ఎన్నికల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారు లు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతాయని మండల ప్రత్యేకాధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 335 గ్రామపంచా యతీలు, 2,874 వార్డు స్థానాలకు మూడు విడతల్లో 87 జోన్‌లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, జోనల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేందార్లను సంద ర్శించి రూట్ మ్యాప్, పోలింగ్ కేంద్రాలలో వసతులు, నెట్‌వర్క్‌పై నివేదికలు ఈ నెల 5వ తేదీలోగా సమర్పిం చాలని ఆదేశించారు. మొదటి విడుత ఎన్నికల్లో భాగం గా ఈ నెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలకు రిపోర్టు చేసిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు వారికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఎన్నికల సామగ్రి అందజేసి వారిని పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ చేపట్టాల న్నారు. ఫలితాలు వెలవరించి ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి తిరిగి సిబ్బందిని స్వీకరించిన కేంద్రా లకు తీసుకువచ్చే వరకు బాధ్యతా యుతంగా విదులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన, భోజన ఏర్పాట్లు చూడాలని తెలిపారు. మండల ప్రత్యేకాధికారులు తమ మండలంలో పంపిణీ కేంద్రం వద్ద ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి భోజన వసతి, అల్పాహారం ఏర్పాట్ల ను పర్యవేక్షించాలని ఆదేశించారు. నోడల్ అధికారులు ఎన్నికల సామగ్రి సిబ్బందికి శిక్షణ, వాహనాల ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, మండల అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా దత్త జయంతి వేడుకలు

**లక్షెట్టిపేట, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** లక్షెట్టిపేట పట్టణంలోని సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు గురువారం ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి మహాభిషేకం, 10 గంటలకు చాలీసా పారాయణం, 12 గంటలకు మంగళహారతి, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదానం జరిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు దీపాలంకరణ, సంధ్య హారతి, పల్లకి సేవ, రాత్రి మండల పూజ, ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## ముజ్జి గ్రామానికి బస్సు సౌకర్యం

**ముథోల్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** ముజ్జి గ్రామానికి బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ సర్పంచ్ పెద్దల్లో లావణ్య మహేందర్, నాయకులు లింగారెడ్డి, గంగారెడ్డి, నర్సయ్యలు నిర్మల్ జిల్లా డిపో మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. పదో తరగతి తర్వాతపై చదువులకు వెళ్లే విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పందించిన మేనేజర్, కొత్త షెడ్యూల్ ద్వారా ముజ్జి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానన్నారు.

# ఎన్నికల నియమావళి పాటించాలి



**లక్షెట్టిపేట, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** రెండవ సాధారణ ఎన్నికల్లో బా గంగా ప్రతీ ఒక్క అభ్యర్థితో పాటు ఎన్నికల సిబ్బంది సైతం నియమావళి తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోహర్ అన్నారు. గురువారం పట్టణంలోని కేవీఎస్ఆర్ గార్డెన్స్‌లో మొదటి విడతలో ఎన్నికలు జరుగనున్న లక్షెట్టిపేట, జన్నారం, దండేపల్లి, హాజీపూర్ మండలాల సర్పంచ్ అభ్యర్థులతో పాటు ఎన్నికల సిబ్బందితో ప్రత్యేక స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థు లంతా సామరస్య పూర్వకంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు. జిల్లా అదనపు ఎన్నికల అధికారి చంద్రయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి ఎన్నికలు చాలా కీలకమన్నారు. ప్రతీ పైసా ఖర్చుకు లెక్క ఉంటుందని నూతనంగా ఒక బ్యాంక్ ఎకౌంట్ ఓపెన్ చేసి దాని ద్వారా లావాదేవీలు జరిపి ఎన్నికల అనంతరం అట్టి ఎకౌంట్ నుంచి చేసిన ఖర్చు వివరాలు ఎన్నికల సిబ్బందికి అప్పగించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేశ్వర్, నాలుగు మండలాల తహసీల్దార్లు శ్రీనివాస్ దేశ్‌పాండే, దిలీప్ కుమార్, రోహిత్ దేశ్ పాండే, రాజమనోహర్ పాల్గొన్నారు.

# ప్రజలంతా ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి



**తలమడుగు, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** ప్రజలందరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచించారు. మండలంలోని సాయిలింగి గ్రామంలో సాయిబాబా ఆలయ 25 సంవత్సరాల వార్షికోత్సవం వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్ ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత ఐదు రోజుల నుంచి సాయిబాబా నూతన ఆభరణాలకు, పూజ లు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు, చండియజ్ఞం నిర్వహించారు. గురువారం వార్సికోత్సవం చివరి రోజు వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోగురామన్న మాట్లాడుతూ.. దేవుడు అందరికి ఒక్కడేనని, సబ్‌కా మాలిక్ ఎక్ హై అని సాయిబాబా చెప్పేవారన్నారు. కార్యక్రమంలో అశోక్, రవి, పోచ్చన్న, వెంకటేష్, శ్రీకాంత్, ప్రకాష్, ప్రమోద్ పాల్గొన్నారు.



## బడి బయట పిల్లల గుర్తింపుపై సర్వే

**కాసిపేట, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని చింతగూడ హాబిటేషన్‌లో బడి బయట పిల్లల గుర్తింపుపై దేవాపూర్ విద్యాశాఖ సీఆర్పీ మంతెన రమేష్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. ఈ మేరకు గ్రామంలో పిల్లలు చదువు ఆపేసిన వారిని గుర్తించి వారి వివరాలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు పంపనున్నట్లు సీఆర్పీ రమేష్ తెలిపారు. డ్రాపౌట్ గల కారణాలు, వారి వయస్సు ఆధారంగా వారిని పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలపై వివరాలను సేకరించి అధికారులకు పంపుతామన్నారు. ప్రతి గ్రామంలో సర్వే చేపట్టి వివరాలు నమోదు చేస్తామని, ప్రతిఒక్కరూ చదువుకోవాలనే లక్ష్యమన్నారు.

## బైక్ ట్రాక్టర్ ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

**కాగజ్‌నగర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మండలం గన్నారం-ఆరెగూడ సమీపంలో గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన బైక్, ట్రాక్టర్‌ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తలకు తీవ్ర గాయాల య్యాయి. అతని పరిస్థితి



విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఈగాం ఎస్సై కళ్యాణ్ తెలియజేశారు. కాగజ్‌నగర్ మండలం గన్నారం-ఆరెగూడ మధ్య బైక్‌పై ప్రయాణి స్తున్న ఒక వ్యక్తిని ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఈ ఘట నలో బైకర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగజ్‌నగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ, బాధితుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో, మెరుగైన వైద్యం నిమిత్తం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది అని తెలిపారు.

# ఇబ్బందులు లేకుండా ఎన్నికలు నిర్వహించాలి

**కలెక్టర్‌ల వీడియో కాన్వరెన్స్‌లో రాష్ట ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశం**



**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)** గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో హైదరాబాద్ నుండి ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, ఉపసర్పంచ్ ఎన్నికల ఎన్నిక పారదర్శంగా లన్నారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన నామినేషన్ల ప్రక్రియ, ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ... జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఆర్వో స్టేజ్ 2 జోనల్ అధికారులు వెంటనే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించాలని వివరించారు. నిర్దేశించిన జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూడాలని చెప్పారు. సిబ్బంది, ఎన్నికల సామాగ్రి తరలింపునకు అనువైన వాహనాలను వెంటనే సమకూర్చాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆబ్సర్వర్ టి. వెంకన్న, ఎల్. విజయ, అదన పు కలెక్టర్ శ్యామలాదేవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెగాస్టార్ 'ఎంఎస్‌జీ' క్రేజీ అప్‌డేట్..



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న కుటుంబ కథా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతికి భారీగా విడుదల కానుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే అభిమానుల్లో మంచి ఆసక్తిని రేపింది. నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్‌డేట్ ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహం పెంచుతోంది. 'మీసాల పిల్ల' తరువాత 'శశిరేఖ'కు రెడీ అవుతున్న మూవీ టీమ్.. సినిమా నుంచి వచ్చిన మొదటి పాట 'మీసాల పిల్ల' పెద్ద హిట్ అయ్యింది. యూట్యూబ్‌లో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ సంపాదించిన ఈ పాట తర్వాత ఇప్పుడు రెండో సింగిల్‌కు సమయం వచ్చింది.సినిమా టీమ్ ప్రకారం, రెండో పాట 'శశిరేఖ' డిసెంబర్ 8, 2025న విడుదల కానుంది. దాని ప్రోమో మాత్రం డిసెంబర్ 6న రాబోతుంది. ఈ అప్డేట్‌తో పాటు చిరంజీవి- నయనతార కలిసి కనిపించే అందమైన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్ సోషల్ మీడియా హంగామా చేస్తోంది.శశిరేఖ పాటను సంగీత దర్శకుడు భీంస్ సిసిరోలియో కుదిర్చారు. కొరియోగ్రఫీని భాను రూపొందించారు. ఈ పాటను కేరళలో అందమైన లొకేషన్లలో చిత్రీకరించారు. చిరంజీవి చేసిన డ్యాన్స్ స్టెప్స్ ఈ పాటలో హైలైట్‌గా ఉండబోతున్నాయని యూనిట్ సభ్యులు చెబుతున్నారు.ఈ సినిమా మరో ప్రత్యేకత ఏమిటంటే -ఇందులో వెంకటేశ్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపిస్తారు. చాలా సంవత్సరాలుగా చిరంజీవితో కలిసి పనిచేయాలని కోరుకున్న వెంకటేశ్‌కు ఈ సినిమా ఆ అవకాశం కల్పించింది. వెంకటేశ్ తన షూటింగ్ ముగిసిన విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ, "చిరంజీవితో కలిసి పని చేయడం ఎంతో ఆనందమైన క్షణం. ఈ సినిమా నాకు ఎన్నో మంచి జ్ఞాపకాలు ఇచ్చింది. 2026 సంక్రాంతికి ఈ చిత్రంతో ప్రేక్షకులను కలవడానికి ఎదురు చూస్తున్నా" అని పేర్కొన్నారు. దీనికి వెంటనే చిరంజీవి స్పందిస్తూ, "నా ప్రియమైన సోదరుడు వెంకీ... ఈ సినిమాలో భాగమైనందుకు ధన్యవాదాలు. నీతో గడిపిన పది రోజుల షూటింగ్ ఎంతో ఆనందాన్నిచ్చింది." అని తెలిపారు.

# లెనిన్ భాగ్యశ్రీ ప్లస్ అవుతుందా..?

టాలీవుడ్ లో సక్సెస్ ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా వరుస ఆఫర్లు అందుకుంటున్న బ్యూటీ భాగ్య శ్రీ బోర్స్. తెలుగులో మిస్టర్ బచ్చన్ తో ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు నెక్స్ట్ కింగ్ డమ్, కాంత రీసెంట్ గా ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా చేసింది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా రిజల్ట్ భాగ్య శ్రీని సంతృప్తి పరచిందనే చెప్పొచ్చు. తన సినిమాకు యునానిమస్ పాజిటివ్ టాక్ రావడం భాగ్యానికి మంచి సంతోషాన్ని ఇచ్చినట్టు ఉంది. అఫ్కోర్స్ ఆంధ్రా కింగ్ కలెక్షన్స్ లెక్కలు ఎలా ఉన్నా సినిమాతో భాగ్య శ్రీ వర్క్ సాటిస్ఫ్యాక్టరీగానే అనిపించింది.రామ్ తో ఆమె జోడీ కూడా ఆకట్టుకుంది. ఐతే ఈ సినిమా తర్వాత భాగ్య శ్రీ బోర్స్ అక్కినేని హీరో అఖిల్ తో లెనిన్ సినిమాలో నటిస్తుంది. లెనిన్ సినిమాను మురళి కిషోర్ డైరెక్ట్ చేస్తున్నాడు. సినిమాలో ముందు అఖిల్ సరసన శ్రీలీలను హీరోయిన్ గా అనుకున్నారు. కానీ మధ్యలో ఏమైందో ఏమో శ్రీలీల ప్లేస్ లో భాగ్య శ్రీ ఎంట్రీ ఇచ్చింది. సితార ఎంటర్టైన్మెంట్స్ లో కింగ్ డం సినిమా చేసిన భాగ్య శ్రీ మళ్లీ అదే బ్యానర్ లో వస్తున్న లెనిన్ కి సెలెక్ట్ అయ్యింది.లెనిన్ సినిమాను అన్నపూర్ణ బ్యానర్ లో అక్కినేని నాగార్జున కూడా సహ నిర్మాతగా ఉన్నారు. అఖిల్ లెనిన్ కి భాగ్య శ్రీ ఎంతవరకు ప్లస్ అవుతుందా అన్న డిస్కషన్ మొదలైంది. లెనిన్ టీజర్ తో ఇంప్రెస్ చేసిన అందులో శ్రీలీల హీరోయిన్ గా కనిపించింది. సో భాగ్య శ్రీతో కొత్త టీజర్ లేదా ఏదైనా ప్రమోషనల్ కంటెంట్ వదలాల్సి ఉంది. అఖిల్ తో భాగ్య శ్రీ జోడీ బాగుంటుందని ఫ్యాన్స్ చెబుతున్నారు.భాగ్య శ్రీ కూడా లెనిన్ తో మరోసారి ఆడియన్స్ ని అలరించాలని చూస్తుంది. స్టార్ మెటీరియల్ అయిన అమ్మడు సరైన హిట్ పడితే టాప్ చెయిర్ లోకి వెళ్లే అవకాశం ఉంది. కానీ తీసిన సినిమాలేవి అమ్మడికి సాలిడ్ హిట్ ఇవ్వలేదు. మరి లెనిన్ తో అయినా భాగ్య శ్రీకి లక్ కలిసి వస్తుందేమో చూడాలి. లెనిన్ సినిమా అసలైతే నవంబర్ రిలీజ్ అవ్వాల్సింది కానీ ఎందుకో సినిమా రిలీజ్ కాలేదు. అంతేకాదు సినిమా ప్రమోషన్స్ కూడా మేకర్స్ మొదలు పెట్టలేదు. తెలుస్తున్న సమాచారం ప్రకారం అఖిల్ లెనిన్ సినిమా నెక్స్ట్ సమ్మర్ రిలీజ్ ఉంటుందట. మరి సినిమాతో అమ్మడు ఎలాంటి క్రేజ్ తెచ్చుకుంటుందో చూడాలి. లెనిన్ తర్వాత భాగ్య శ్రీ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. ఐతే ఆంధ్రా కింగ్ ఇచ్చిన పుష్ తో అమ్మడు కెరీర్ ని మరింత క్రేజీగా మార్చుకోవాలని చూస్తుంది.



# ఫిబ్రవరిలో విజయ్ - రష్మికల పెళ్లి..



నటి రష్మిక- విజయ్ దేవరకొండ ఫిబ్రవరిలో పెళ్లి చేసుకోనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఒక హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక ఈ వార్తలపై స్పందించారు. తాను ఈ రూమర్స్‌ను ఖండించలేనని అన్నారు. "నేను ఈ వార్తలను ఇప్పుడే ధ్రువీకరించలేను. అలాగని వీటిని ఇప్పుడు ఖండించనూ లేను. పెళ్లి గురించి ఎప్పుడు, ఎక్కడ మాట్లాడాలో అప్పుడు మాట్లాడతాను. కచ్చితంగా మీ అందరితో పంచుకుంటాను. అంతకుమించిన వివరాలను ఇప్పుడే వెల్లడించలేను" అని అన్నారు "నేను వ్యక్తిగత జీవితం గురించి బయటకు వెల్లడించడానికి ఇష్టపడను. పర్సనల్ లైఫ్‌ను చాలా సీరియస్‌గా తీసుకుంటాను. ఇంట్లో ఉన్నప్పుడు వర్క్ గురించి మాట్లాడను. బయటకు వచ్చినప్పుడు పర్సనల్ వర్క్ గురించి మాట్లాడను. ప్రతి పనికి ప్రణాళికలు వేసుకుంటాను. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఒక్కోసారి అనుకున్నట్లు జరగదు. కొన్ని కారణాల వల్ల ఉన్నట్టుండి షూటింగ్ వాయిదా పడుతుంది. మీటింగ్స్, రిహార్సల్స్ కారణంగా ఒక్కోసారి షూట్ ఆలస్యం అవుతుంది. నేను డబుల్ షిఫ్ట్‌లు చేసిన రోజులు ఎన్నో ఉన్నాయి. నటీనటులు ఎప్పుడూ పనిలో నిమగ్నమై ఉండాలి. నరుటో కార్టూన్ అంటే నాకు ఎంతో ఇష్టం. దాని చూస్తూ విశ్రాంతి పొందుతాను" అని రష్మిక చెప్పారు.ఇక అదే ఇంటర్వ్యూలో రష్మిక తన కెరీర్ గురించి, వరుస విజయాల గురించి మాట్లాడారు. "ఈ ఏడాది నాకు ఎంతో ప్రత్యేకమైనది ఐదు సినిమాలు విడుదలై ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇండస్ట్రీలో ఈ స్థానానికి రావాలంటే ఎంతో కష్టపడాలి. విజయం ఒక్కసారిగా రాదు. నేను ఎలాంటి కథల్లోనైనా నటించగలనని ప్రేక్షకులకు తెలియడానికి కొంత సమయం పట్టింది. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలోనే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాను. భాషాపరమైన, జానర్‌లకు సంబంధించిన ఎలాంటి హద్దులు లేకుండా అన్నిరకాల సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నా. ఈ ఏడాదిలో చేసిన ఐదు సినిమాల్లో అన్నీ భిన్నమైన పాత్రలే. అవి చూశాక ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది" అని అన్నారు.



# 'అఖండ 2 కి లైన్ క్లియర్

బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు వార్తలొచ్చాయి. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్‌ను చిత్ర బృందం రద్దు చేయడంతో.. ఆ వార్తలకు బలం చేకూరింది. ప్రస్తుతం అన్ని సమస్యలు పరిష్కారమైనట్లు సమాచారం. మరికాసేపట్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అవుతాయని, శుక్రవారం ఉదయం 8 గంటల షోతో సందడి షురూ కానుంది సినీ వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. లకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు వార్తలొచ్చాయి. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్‌ను చిత్ర బృందం రద్దు చేయడంతో.. ఆ వార్తలకు బలం చేకూరింది. ప్రస్తుతం అన్ని సమస్యలు పరిష్కారమైనట్లు సమాచారం. మరికాసేపట్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అవుతాయని, శుక్రవారం ఉదయం 8 గంటల షోతో సందడి షురూ కానుంది సినీ వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# నేహా శెట్టి టోన్డ్ ఫిజిక్



నేహా శెట్టి పరిచయం అవసరం లేదు. టిల్లు గాని గాళ్ ఫ్రెండ్ కి బోలెడంత ఫాలోయింగ్ ఉంది. తన దగ్గర ఎరక్కపోయి ఇరుక్కుపోతే ఎట్టుంటదో ప్రాక్టికల్ గానే చూపించింది ఈ బ్యూటీ. డీజే టిల్లు బ్లాక్ బస్టర్ విజయం సాధించడంలో నేహా శెట్టి పని తనాన్ని తక్కువ చేయలేం. టిల్లుతో పోటీపడి మరీ నటించింది ఈ కన్నడ బ్యూటీ. నటించిన తొలి సినిమా `రొమాంటిక్`(ఆకాష్ పూరి హీరో)లోను ఎంతో అందంగా కనిపించిన నేహా `గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి`లో అద్భుత నటనతో ఆకట్టుకుంది. ఈ భామ క్యూట్ లుక్స్, మతి చెడే బోల్డ్ ఫ్యాషన్ షూట్ లకు ప్రత్యేకించి ఫాలోయింగ్ ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన దూడ్ బ్లాక్ బస్టర్ విజయం అందుకోగా, ఇందులో నేహాశెట్టి కామియో అప్పియరెన్సుకు మంచి మార్కులే పడ్డాయి. తాజాగా టిల్లు గాని బ్యూటీ ఆరెంజ్ కలర్ పరికిణీలో మతులు చెడగొడుతోంది. ఇదిగో ఇలా స్పెషల్ వెదర్ లో అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ లో నేహా ఇచ్చిన ఫోజులు కుర్రకారు హృదయాలలో గిలిగింతలు పెడుతున్నాయి. ఒక ఫోజ్ లో నేహా తన వీపందాన్ని నడుము మడతలను ప్రదర్శిస్తోంది. ఫోటోషూట్ లో ఇది వెరీ స్పెషల్.. అందుకే ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో వైరల్ అయిపోతోంది. శెట్టి నడుము మడతల సొగసును యూత్ తెగ వర్ణించడంలో బిజీ అయిపోతోంది.నేహా శెట్టి టోన్డ్ ఫిజిక్ ని హైలైట్ చేసే డిజైనర్ లుక్ ఇది. ఆరెంజ్ పరికిణీకి గోల్డ్ కలర్ బార్డర్ మరింత అందాన్ని పెంచింది. మేకప్ లెస్ లుక్ లో శెట్టి ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ఎంపిక చేసుకున్న దుస్తులకు తగ్గట్టే ఆభరణాలను కూడా ధరించింది. ఈ ఆకర్షణీయమైన ఫోటోషూట్ సోషల్ మీడియాల్లో వైరల్‌గా మారుతోంది. యువనటి స్పీడ్ కి తగ్గట్టుగా ఈ ఫోటోషూట్ అద్భుతంగా కుదిరింది. టిల్లు గాని గాళ్ హీటెక్కిస్తోంది! అంటూ అభిమానులు దీనిపై వ్యాఖ్యానిస్తున్నారు.నేహా శెట్టి తెలుగులో నటిస్తూనే కన్నడ పరిశ్రమలోను అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది.





# విజయోత్సాహం




- ఎర్రబస్సే కాదు.. ఎయిర్ బస్సును ఆదిలాబాద్‌కు తీసుకొస్తా
- ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఆదిలాబాద్ అభివృద్ధి
- ఏడాదిలోగా ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభిస్తాం
- ఇంద్రవెల్లిలో 'కొమురం భీం విశ్వవిద్యాలయం'
- వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం
- ఆదిలాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..
- కొరటా-చనాఖాను జాతికి అంకితం చేస్తాం
- తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తాం
- కేసీఆర్ ఇంట్లో కాళేశ్వరం కనకవర్షం
- సొంత పిల్లలే కత్తులతో పొడుచుకుంటున్నరు!
- త్వరలోనే ప్రాణహిత పనులు మొదలు
- రాష్ట్రంలో ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నారు..
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సీఎం వరాల జల్లు
- ఏకగ్రీవాలకు గ్రామస్థులను ఒప్పించండి
- ఆదిలాబాద్ ప్రజా విజయోత్సవ సభలో సీఎం రేవంత్
- ప్రజా విజయోత్సవ సభకు తరలివచ్చిన జనం
- కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన సీఎం ప్రసంగం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఆదిలాబాద్ జిల్లాను వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, పరిశ్రమలు వస్తాయని జిల్లా అభివృద్ధికి చెందుతుందని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద స్వామి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించారు.

## సంవత్సరంలోగా ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభిస్తాం..

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పేద ప్రజల ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, త్వరలో హైదరాబాద్ లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతిపక్షాలను సైతం కలుపుకుని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 700 ఎకరాలలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో భూసేకరణకు జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కొరకు భూమి కేటాయిస్తే కేంద్ర ప్రభుత్వం అవసరమైన అనుమతులు, నిధులు మంజూరు చేసేందుకు అంగీకరించిందని, సంవత్సరంలోగా ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్ట్ పనులను ప్రారంభించి ఎయిర్ బస్సులను నడిపిస్తామని తెలిపారు.

## అమరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటిస్తాం..

ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని, కొమురం భీమ్, రాంజీ గోండు స్ఫూర్తితో ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించడమే కాకుండా అమరుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి, నష్టపరిహారం అందించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాబోవు 2 నెలలలో ప్రత్యేకమైన ప్రణాళికలు తీసుకొని ఇక్కడికే వచ్చి, ఉమ్మడి జిల్లాలో నెలకొన్న సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను ఒకచోట చేర్చి నివేదికలు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆదిలాబాద్‌కు సాగు నీటిని అందిస్తాం..

గతంలో తుమ్మిడిహెట్టి నుండి చేవెళ్ల వరకు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 38 వేల 500 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అంచనా కొరకు టెండర్లు పిలవడం జరిగిందని, వ్యవసాయ భూములకు గోదావరి నీటి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆనాటి నిర్లక్ష్యన్ని సరిదిద్ది ఆదిలాబాద్ ప్రజలకు సాగు నీటిని అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

## సీసీఐ పునఃప్రారంభానికి కృషి..

ఆదిలాబాద్ ప్రాంతంలోని అపారమైన సున్నపు గనులను వినియోగించుకుని సిమెంటు కర్మాగారాలను నెలకొల్పి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, ప్రభుత్వ వైద్య కళాశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం...

ఖమ్మంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంజూరు చేసి పనులు ప్రారంభించామని, ఉమ్మడి ఆదిలాబాద్‌లో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. దాని కోసం స్థల సేకరణ చేయాలని జిల్లాలోని ఎమ్మెల్యేలకు సూచించారు. ఎమ్మెల్యేలు తల ఒక చోటు పేరు చెబుతున్నారని.. తనకైతే ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఉందన్నారు. యూనివర్సిటీకి గోండు వీరుడు కుమ్రంభీం పేరు పెడితే బాగుంటుందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## త్వరలో ఉద్యోగాలకు నోటిఫికేషన్..

ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుండి భర్తీ చేసేందుకు కృషి చేసి 61 వేల మంది నిరుద్యోగులకు ఎల్.బి. స్టేడియంలో ప్రజల సాక్షిగా నియామక పత్రాలను అందించడం జరిగిందని తెలిపారు. పారదర్శకంగా పరీక్షల నిర్వహించి 562 మంది గ్రూప్ 1 అధికారులను నియమించామని, గ్రూప్ 2లో 785 మందికి, పోలీస్, వైద్య శాఖతో పాటు ఇతర శాఖలలో ఉద్యోగాలు కల్పించి తెలంగాణ పునర్నిర్మాణంలో యువతను భాగస్వామ్యులను చేయడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజులలో మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటామని, తెలంగాణ యువత అధికారులుగా, ఉద్యోగులుగా తెలంగాణ పునర్నిర్మాణంలో పాలు పంచుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో నిరుద్యోగులు తిరగకుండా బుద్ధిగా చదువుకోవాలని తెలిపారు.

## మార్చ్‌లో అడబిడ్డలకు ఇందిరమ్మ చీరల పంపిణీ..

తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి 2 సంవత్సరాల కాలంలో 8 వేల 100 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డలను 1 వేయి బస్సులకు యజమానులను చేసామని, సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, పెట్రోల్ బంకుల నిర్వహణకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలోని ఆడబిడ్డలను అన్ని వ్యాపార రంగాలలో ప్రోత్సహించి ఆర్థిక అభివృద్ధి సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు చీర సారె పెట్టే తెలంగాణ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో 65 లక్షల మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను అందించడం జరిగిందని, మార్చి-2026 నెలలో మున్సిపాలిటీలలోని మహిళలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసేందుకు కృషి చేస్తామని, కుటుంబ మర్యాదను నిలబెట్టే విధంగా ఆడబిడ్డలను యజమానులను చేశామని తెలిపారు.

## సన్నరకం వడ్లకు మద్దతు ధరతో బోనస్...

దేశంలోనే వరి పంట మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలబడిందని, రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు. చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించడం జరుగుతుందని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మంది ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారని తెలిపారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా అదిలాబాద్ మున్సిపల్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, కలెక్టరేట్ భవన సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్, పోలీస్ గృహ సముదాయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం పట్టణ మహిళా సమాఖ్య - 160 స్వయం సహాయక సంఘాలకు 19 కోట్ల 69 లక్షల 33 వేల రూపాయల బ్యాంకు రుణం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ ప్రతినిధి పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవాలకు ఒప్పించండి..

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున గ్రామస్థులను సమన్వయం చేసుకొని ఏకగ్రీ వాలకు ఒప్పిం చాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. మం చివాళ్లను సర్పంచులుగా ఎన్నుకోవాలని.. తాను నిధులు ఇస్తానని అభివృద్ధి చేసే భాద్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వినోద్, వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీలు దండే విట్టల్, మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, వేణుగోపాల చారి, ఇండియన్ ఆయిల్ ప్రతినిధి పూర్ణ చందర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ సేకరణకు నిధులివ్వండి



కొరటా-చనాఖా ప్రాజెక్ట్ నిర్మాణం 97శాతం పూర్తయింది. పెండింగ్‌లో ఉన్న ఆయకట్టు భూసేకరణ నిధులు త్వరగా విడుదల చేసి సాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలి. ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ సీఎం ఆదిలా బాద్కు ఎయిర్పోర్టు భూ సేకరణ జీవో జారీ చేశారు. అలాగే పంటచేలకు రోడ్లు వేసేలా పొలంబాటకు రూ.40 కోట్లు విడుదల చేశారు. జిల్లాను దత్తత తీసుకుని ప్రత్యేక ప్రేమ చూ పుతూ అభివృద్ధికి సహకరిస్తున్న సీఎంకు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు.

-పాయల్ శంకర్, ఎమ్మెల్యే ఆదిలాబాద్

## సమస్యలపై సమీక్ష నిర్వహించాలి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో సాగునీటి చెరువులు, కెనాల్స్, రోడ్లు, పాఠశాలల పరిస్థితులు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించేలా ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్ష సమావేశం సీఎం అధ్యక్షతన నిర్వహించాలి. ఉట్నూర్ ఐటీడీఏకు ఆరేళ్లుగా పాలకవర్గం నియమించకపోవడంతో పోడు భూములు వంటి ఆదివాసీల సమస్యలపై చర్చించే అవకాశం లేదు. ఐటీడీఏ పాలకవర్గాన్ని నియమించాలి. ఎయిర్ పోర్టు భూ సేకరణకు జీవో జారీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు.

-గోడం నగేశ్, ఎంపీ, ఆదిలాబాద్

## యువత నైపుణ్యాభివృద్ధికి చర్యలు



అహంకార, అవినీతి కారణంగానే గత ప్రభుత్వాన్నిప్రజలు ఓటు ద్వారా గద్దె దించి ప్రజాప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇం దిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నాం. బీఆర్ఎస్ పాలన లో అమలు కానీ అనేక పథకాలను ప్రజలకు అం దిస్తున్నాం. ముఖ్యంగా యువతలో నైపుణ్యాలు మెరుగుపర్చేలా ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేశాం.

- గడ్డం వివేక్, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి



# కోడెపై పులి దాడి

## ప్రాణభయంతో చెట్టెక్కిన పశువుల కాపరి

**వేమనపల్లి, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మండలంలోని చామనపల్లి అటవీ ప్రాంతంలో పులి సంచారం కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన పశువుల కాపరి జంపం పవన్ గురువారం సాయంత్రం పశువుల మందను తోలుకుని ఇంటికి వస్తుండగా పెద్దవాగు సమీపంలో పులిదాడి చేసింది. భయాందోళన చెందిన కాపరి చేతిలో ఉన్న గొడ్డలి, టిఫిన్ బాక్స్ పక్కన పడేసి పక్కనే ఉన్న మద్దిచెట్టు ఎక్కాడు. పులి కదలికలను ఫోన్లో బంధించాడు. చూస్తుండగానే దుర్గం బానయ్యకు చెందిన కోడెపై దాడి చేయడంతో అది తప్పించుకుంది. చెట్టు మీదనే ఉన్న పవన్ ఇంటికి ఫోన్ చేయడంతో గ్రామస్తులు డప్పులతో శబ్ధం చేస్తూ బయలుదేరారు. శబ్దానికి పులి అక్కడి నుంచి పారిపోయింది. విషయం తెలుసుకున్న బద్దంపల్లి, చామనపల్లి అటవీ సెక్షన్, బీట్ అధికారులు స్వామి, స్వరూప, రాజ్‌కుమార్, హేమంత్ ఘటనా స్థలానికి వెళ్లి పులి పాదముద్రల కోసం వెతికారు. రేగడి రాళ్ళు రప్పలు ఉన్న నేలపై పాదముద్రలు లభ్యం కానట్లు తెలుస్తోంది. సంఘటన స్థలానికి మూడు కిలోమీటర్ల దూరంలోని బమ్మెన అటవీ ప్రాంతం సమ్మక్క తల్లి గద్దెల వద్ద పులి పాదముద్రలు గుర్తిం చినట్లు తెలుస్తోంది.

## నీల్వాయి అడవిలోకి పెద్దపులి..!

**దహెగాం, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మూడు రోజుల క్రితం బెజ్జూర్ మండలంలోని కుశ్నపల్లి ప్రాంతంలో కనిపించిన పెద్దపులి బుధవారం పెంచికల్‌పేట్, దహెగాం మండలాల మధ్యలో పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో సంచరించింది. అటవీ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి పులి కదలికలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. సమీప గ్రామాల్లో డప్పు చాటింపు వేయిం చారు. బెజ్జూర్, పెంచికల్‌పేట్, దహెగాం మండలాల్లో అలజడి రేపిన పులి గురువారం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మీదుగా నీల్వాయి అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ప్రాణహిత కాలువ వెంబడి కన్నెపల్లి మండలం ఆనంద్‌పూర్ వద్ద పులి అడుగులు గుర్తించారు. అక్కడి నుంచి నీల్వాయి అడవిలోకి వెళ్లిందని పేర్కొంటున్నారు. నవంబర్, డిసెంబర్ మాసాల్లో అడవిలో పులి గాండ్రింపులు వినిపిస్తాయని ప్రజలు వాపోతున్నారు.

## జీవితంపై విరక్తితో ఒకరి ఆత్మహత్య

**లక్ష్మణచాంద, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
జీవితంపై విరక్తితో ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై గోపి తెలిపిన వివరాల మేరకు సోన్ మం డలంలోని గంజాల్ గ్రామానికి చెందిన బందెల రవి (38) అప్పుల బాధతో మద్యానికి బానిసయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 3న గ్రామ సమీపంలోని తన పొలంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్తులు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## అనారోగ్యంతో వృద్ధురాలి ఆత్మహత్య

**కుభీర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
అనారోగ్యంతో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. మండలంలోని దొడర్నా తండాకు చెందిన జాదవ్ రేణబాయి (70) వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలు భరించలేక బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు యత్నించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

# బ్రీఫింగ్ హాల్ ప్రారంభించిన డీజీపీ

**సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు, బందోబస్తు సూచనలు చేసే సమయంలో ఉపయోగపడేలా నిర్మాణం**
**టీజీఎస్పీ సిబ్బందితో మాట్లాడి సమస్యలపై ఆరా**

**ఉట్నూర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
సిబ్బంది విధులలో ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించేందుకు నూతనంగా ఉట్నూర్ డిఎస్పి కార్యాలయం నందు నిర్మించిన బ్రీఫింగ్ హాల్ మరియు క్లాసు రూమ్ను తెలంగాణ రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి గురువారం సాయంత్రం ప్రారంభించారు. ముఖ్యంగా సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో పూర్తి సౌకర్యాలతో నూతన భవనాన్ని ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందికి శిక్షణ సమయంలో ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని తెలిపారు. ఉట్నూర్ సబ్ డివిజనల్ కార్యాలయంలో నూతనంగా ప్రారంభించబడిన అమరవీరుల పేరుతో నిర్మించబడిన బ్యారక్‌ను పరిశీలించి సిబ్బందితో సమస్యలపై ఆరా తీశారు. ఎలాంటి సమస్యలున్న పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సిబ్బంది విధులలో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిని సూచించారు. విధులలో ఇలాంటి నిర్లక్ష్యం పాటించకూడదని రానున్నది ఎన్నికల సమయమని, ఎన్నికలలో కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. కార్యాలయాన్ని బ్రీఫింగ్ హాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మల్టీ జోన్ వన్ ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఐజి ఎం రమేష్, అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్



అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఏఎస్పి అడ్మిన్ పి.మౌనిక, అధికారులు సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మా..ఎందుకిలా చేశావ్..!






- క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య
- తల్లి ప్రేమకు దూరమైన చిన్నారులు
- తల్లడిల్లిన పసి హృదయాలు
- బిర్సాయిపేటలో విషాదం

**ఉట్నూర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
అమ్మలే ఆకలి అవుతుంది.. అంటూ చిన్నారుల ఏడుస్తూ కనిపించిన దృశ్యం అందరి హృదయాలను కలచివేసింది. క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య చేసుకోవడంతో దీనావస్థలో ఉన్న ఆ చిన్నారుల ఘటన బుధవారం రాత్రి ఉట్నూర్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బిర్సాయిపేట మొతిరాం గూడకు చెందిన మంగం భీమ్రావ్ కూతురు రజిత (27), లింగాపూర్ మండలంలోని మాన్కుగూడకు చెందిన సుదర్శన్ కి 5ఏళ్ల క్రితం సాంప్రదాయ ప్రకారం వివాహం జరిగింది. వీరి జీవితంలో ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివాహం అయిన 6నెలల నుండి సుదర్శన్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొవడం వల్ల భార్య రజితతో తరుచు గొడవలు జరుగుతుండేవి. పలుమార్లు పంచాయతీ పెట్టినప్పటికి ఆయన తీరు మార్చు కోలేదు. అదే విధంగా సుదర్శన్ రోజు తాగి వచ్చి గొడవలు చేస్తుండడంతో పాటుగా నువ్వు చనిపోతే వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని చెప్పేవాడని దీని వల్ల మృతురాలు తీవ్ర మనస్తాపం చెందేది. ఈ సమయంలో సుదర్శన్ బుధవారం మృతురాలితో గొడవపడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మీ ఇంటికి తీసుకెళ్లాలని చెప్పగా రజిత తమ్ముడు రవి బైక్ పై తిరిగి రాత్రి తల్లిగారి ఇంటికి వస్తున్న మండలం లోని ఘన్ పూర్ గ్రామం రాగానే మృతురాలు బైక్ పై నుండి కిందికి దూకి అడవిలోకి వెళ్ళి క్షణికావేశంతో చున్నీతో ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. తల్లి మృతి చెందిన విషయం తెలియక ఆ చిన్నారులు తల్లడిల్లడంతో అందరి హృదయాలను కలచివేసింది. తల్లి కోసం ఆరాటపడుతున్న పడుతున్న పసి హృదయాలను చూసి చూసిన ప్రజలు కంటతడి పెట్టుకున్నారు.


## ఆదిలాబాద్ జిల్లాను మినీ కాశ్మీర్ చేస్తాం: మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
రానున్న రోజుల్లో టూరిజం హబ్‌గా ఆదిలాబాద్ మారబోతోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రకృతి సౌందర్యంతో పా టు చారిత్రాత్మక నేపథ్యం ఆదిలాబాద్ జిల్లాకు ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆదిలాబాద్‌ను మినీ కాశ్మీర్ మారుస్తామని.. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. దీంతో ఆదిలాబాద్‌కు పెట్టుబడులు వస్తాయని.. యువకులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దే గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. అంతకు ముందు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పథకాలను అమలు చేస్తూ ప్రజాపాలన అందిస్తుంది. జిల్లాలోని రైతులకు మేలు చేకూర్చేలా రూ.2,500 కోట్ల రుణమాఫీ, రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పేదలకు దొడ్డుబియ్యం కాకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ట్రాన్స్ జెండర్



**జైపూర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వెంకట్రావ్‌పల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అదే గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ కుమ్మరి వైశాలి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఆ పంచాయతీ సర్పంచ్ స్థానాన్ని జనరల్ మహిళకు రిజర్వేషన్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో వైశాలి నామినేషన్ దాఖలు చేశారు. ఇటీవల జరిగిన చెన్నూర్ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్‌గా తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని వైశాలి చెప్పారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా విద్యార్థి

**మంచిర్యాల, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 ఖోఖో పోటీలకు జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ముత్యం బుచ్చన్న గురువారం తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంచిర్యాల మోడల్ స్కూల్‌లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న వై నందిని ఈనెల ఐదు నుంచి ఏడవ తేదీ వరకు సికింద్రాబాద్‌లోని వెస్లీ జూనియర్ కాలేజ్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటుందన్నారు. నందినిని మంచిర్యాల డీఐఈఓ అంజయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ కళాశాల క్రీడల సమాఖ్య కార్యదర్శి బాబురావు, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీడీ సుదీప్ అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**లక్ష్మణచాంద, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**
గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి మహిళ మృతి చెందిన సంఘటన సోన్ మండలంలోని గంజాల్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్సై గోపి తెలిపిన వివరాల ప్రకారం మతిస్థిమితం లేని ఓ మహిళ గురువారం రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. గంజాల్ గ్రామానికి చెందిన లింగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**ఉట్నూర్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**



ప్రేమించిన అమ్మాయి తన ప్రేమను నిరాకరించడంతో మనస్తాపానికి గురై పురుగుల మందుతాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని గంగన్నపేటకు చెందిన జాడి లక్ష్మీనారాయణ (17) కొంత కాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. తన ప్రేమను యువతి నిరాకరించడంతో గత నెల 7న పురుగుల మందు తాగాడు. విషయం స్నేహితులతో చెప్పడంతో ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.












# ప్రజాకాంక్షకు ప్రతిబింబం

## ఆదిలాబాద్‌లో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన


జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి 260.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గురువారం పట్టణంలోని ఐబీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలకు సీఎం హాజరయ్యారు. ఏరోడ్రమ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద నుండి కార్ లో రోడ్డుమార్గాన సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సభ ప్రారంభించే ముందు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.18.70 కోట్లతో ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం శంకుస్థాపన చేశారు. అలాగే రూ.1.75 కోట్ల పెట్టుబడితో ఇందిరా మహిళా శక్తి క్రింద స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంక్ స్థాపనకు శంకుస్థాపన చేశారు. రూ.19.69 కోట్లతో 160 స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు చేశారు. రూ.200 కోట్లతో పట్టణ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.2 కోట్లతో పట్టణంలోని మహాలక్ష్మి వాడ, విద్యానగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అదనపు గదుల నిర్మణం, ఆధునికీకరణకు శంకుస్థాపన చేశారు.పట్టణ భద్రతను మరింత బలోపేతం చేసి, శాంతి-భద్రతల పరిరక్షణను అత్యున్నత స్థాయిలో కొనసాగించేందుకు రూ.11.93 కోట్లతో 18 పోలీస్ క్వార్టర్స్, 2.6 కోట్లుతో 3 ఇంటెలిజెన్స్ విభాగం క్వార్టర్స్, 2 కోట్లతో భరోసా కేంద్రం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. స్థిరమైన, నిరంతర విద్యుత్ సరఫరా క్రమంలో ఆదిలాబాద్ ఆపరేషన్ సర్కిల్ పరిధిలో ఉన్న రూ. 231.24 లక్షల నిధులతో కొత్త కలెక్టరేట్ సమీపం వద్ద టీజీఎన్.పీడీసీఎల్ ద్వారా 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. మొత్తం 260.45 కోట్ల అభివృద్ధి పనులకు సభ ప్రాంగణం నుండే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఇందులో స్థానిక శాసన సభ్యులు పాయాల్ శంకర్, రాష్ట్రమంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ఎం పి నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, గడ్డం వినోద్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు ఉన్నారు.
















# పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి






- గ్రామాల్లో ఎన్నికలపై అవగాహన కల్పించాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి
- శాంతి భద్రతలు, మతపరమైన సమస్యల తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలి
- ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేయాలి
- మద్యం, నగదు రవాణాను అడ్డుకోవాలి
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ఎస్పీలతో డీజీపీ శివధర్ రెడ్డి సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రం లో మూడు విడుతలుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీలతో తెలంగాణ రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రజలకు ప్రశాంతమె_న వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల సందర్భంగా చేపట్టవలసిన ఎన్నికల నియమాలని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. మహారాష్ట్రతో సరిహద్దు తో ఉన్న నేపథ్యంలో అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్ట్ ద్వారా అడ్డుకోవాలని తెలిపారు. మతపరమైన సమస్యలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల నందు ఎక్కువ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులలో సాయిద సిబ్బందిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలో సమస్యలను సృష్టించే వారిని బైండోవర్ చేస్తూ ఉండాలి అన్నారు, ప్రజల లో నమ్మకం పెంచేందుకు మరియు ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల ధైర్యం నింపాలన్నారు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజల లో పోలీసులు పట్ల నమ్మక పెంచాలి అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తట్టి పోలీస్ యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలి అని తెలిపారు. ఎన్నికల పూర్తయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. విడిసి ఆలాగడాలను అరికట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఇలాంటి శాంతి భద్రతల సమస్యలు సమస్యలు తలెత్తకుండా రూట్ మొబైల్ లను ఏర్పాటు చేయాలన్నారు. మహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్నందున చెక్ పోస్టలను ఏర్పాటు చేసి, మద్యం అక్రమ రవాణాలను అడ్డుకోవాలన్నారు. గ్రామాలలో ఎన్నికలు నిర్వహించకుండా వేలం పాటలు వేసే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఎక్కువ సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేస్తూ కట్టడం చేయాలన్నారు. సెల్ఫోన్ నెట్వర్క్ లేని సందర్భంలో విహెచ్ఎఫ్ సెట్ ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థను నిర్మించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ల వారిగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగుతున్న విషయాలను తెలుసుకోవాలని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రత్యక్ష పరీక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని, ఎన్నికలు ప్రభావితం చేసేలా ఎలాంటి చర్యలు చేపట్టకూడదు అని తెలిపారు. ఎటువంటి రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొనవద్దని సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మల్టీ జోన్ వన్ ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఐజి రమేష్, అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, మంచిర్యాల ఏసీపీ భాస్కర్, అదనపు ఎస్పీలు కాజల్ సింగ్, సురేందర్ రావు, ఏఎస్పి చిత్తరంజన్, మౌనిక, డీఎస్పీలు వహీదుద్దీన్, వెంకటేశ్వర్, శ్రీనివాస్, జీవన్ రెడ్డి, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎయిర్పోర్ట్ రావడం సంతోషం

### ఎమ్మెల్యే పాయల్ శంకర్

### సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసల జల్లు

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

సభలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డిపై ప్రశంస జల్లు కురిపించారు. జిల్లాలో 700 ఎకరాల్లో ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణ జీవో జారీ చేయడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుతో జిల్లాలోని విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా రూ.40 కోట్లు మంజూరు చేసి ఆదిలాబాద్ నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించాలని, రైతులు తమ పొలాలకు వెళ్లే విధంగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. 30 సంవత్సరాలుగా జిల్లాలో మూసి ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీని నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం తెరవాలని, చనాక కొరాట ప్రాజెక్ట్ పనులు 95 శాతం పూర్తయ్యాయని, మిగిలిన భూసేకరణ పనులు పూర్తి చేస్తే దాదాపు 65 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కుమ్రం భీం ఆదివాసీ కాలనీలో గుడిసెలలో నివసిస్తున్న 2 వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, జైనథ్లోని లక్ష్మీనారాయణ ఆలయం, బేల మండలంలో సదల్పూర్లో బైరాన్ దేవ్ శివుని ఆలయ అభివృద్ధికి ప్రతే ్యక నిధులు జారీ చేయాలని, రైతులను ఆదుకోవాలని, జొన్న పంటను కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

# ఆర్థిక నేరాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి

- శాంతి భద్రతల పర్యవేక్షణ పోలీస్ శాఖ లక్ష్యం
- నిర్మల్ పోలీసింగ్ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలి
- రాష్ట్ర డీజీపీ బి.శివధర్రెడ్డి
- నిర్మల్లో నూతన భవనాల ప్రారంభోత్సవం



**నిర్మల్, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ పోలీస్ దేశానికి రోల్ మోడల్గా పనిచేస్తుందని రాష్ట్రంలో ఆర్థిక నేరాలతో పాటు శాంతి భద్రతల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రం లో రూ.13 కోట్లతో నిర్మించిన పోలీస్ క్వార్టర్లలను ప్రారంభించి, రూ.3.50 కోట్లతో నిర్మించే ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ అభిలాష అభినవ్, డిఐజి రమేష్రెడ్డి, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి భూమి పూజ నిర్వహించారు. రాష్ట్రంలో తెలంగాణ పోలీస్ వినూత్న సంస్కరణలతో ముందుకు పోతుందన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణ ఆర్థిక నేరాలు నియంత్రణ సైబర్ నేరాల అడ్డుకట్టు చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రధానంగా దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీ స్ వ్యవస్థను ప్రజలతో కలిసి పని చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసు ఉద్యోగుల సంక్షేమంపై కూడా దృష్టి పెట్టడం జరిగిందన్నారు. నూతనంగా నిర్మించిన ఈ ఆధునిక భవనాలు పోలీసు సిబ్బందికి మెరుగైన పనిస్థలం, నివాస వాతావరణం అందించడమే కాకుండా, జిల్లాలో సేవల నాణ్యతను పెంచేందుకు దోహదపడతాయన్నారు. నిర్మల్ పోలీసింగ్ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని, ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పని చేయాలని అన్ని స్థాయి అధికారులను డీజీ పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఐజి రమేష్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్అహ్మద్ ఏఎస్పీ రాజేష్ మీ, ఉపేందర్ రెడ్డి, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్కు ఎంపికైన జాడి ప్రవీణ్



**కాసిపేట, డిసెంబర్ 4 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ సైన్స్ ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ ప్రతిష్టాత్మకమైన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2025లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. డిసెంబర్ 6 నుండి 9 వరకు హర్యానాలోని పంచకులాలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ జరగనుంది. ఐఐఎస్ఎఫ్ అనేది దేశ వ్యాప్తంగా శాస్త్ర వేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పరిశోధకుల యొక్క వినూత్న ఆలోచనలు, సాంకేతిక అభివృద్ధి, పరిశోధనలను ప్రదర్శించే అతిపెద్ద వేదికల్లో ఒకటి. అత్యాధునిక అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో, అలాగే వివిధ వినూత్న, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో విద్యార్థులకు మార్గ నిర్దేశం చేయడంలో పేరుగాంచారు. గ్రామీణ విద్యార్థులను సైన్స్, పరిశోధన ఆవిష్కరణల వైపు ప్రోత్సహిస్తున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులు ప్రవీణ్ ఎంపిక కాగా తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆయన భాగస్వామ్యం గ్రామీణ విద్యార్థులను జాతీయ స్థాయి సైన్స్ కార్యకలాపాల్లో పాల్గొనేందుకు ప్రేరేపిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.